మన్యంకొండలో అదనపు కలెక్టర్ పూజలు

వెంకన్న సన్నిధిలో మయాంక్ మిట్టల్, కుటుంబసభ్యులు

పాలమూరు, జనవరి 13: నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ కుటుంబసభ్యులతో కలిసి శనివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి విశేష అర్చన వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. చివరగా శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో శ్రీనివాసరాజు, ప్రధాన అర్చకులు ఉన్నారు.

కనుల పండువగా గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణం

గోదాదేవి అలంకరణలో చిన్నారి

నారాయణపేట టౌన్, జనవరి 13: పట్టణంలోని సరాఫ్ బజార్‌లో ఉన్న బాలాజీమందిర్‌లో మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గోదాదేవి, రంగనాథస్వామి వారి కల్యాణాన్ని మేళతాళాలు, వేదమంత్రాలతో కనుల పండువగా నిర్వహించారు. అంతకుముందు ఉత్సవమూర్తుల ఊరేగింపు, పసుపు, కుంకుమ, పంచామృత, కనకాభిషేకాలు, తులసి అర్చన, 108 రకాల వంటలతో నైవేద్యం, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మహేశ్వరీ సమాజ్ మహిళలు, యువతి, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

రుద్రారంలో వైభవంగా రాములోరి పల్లకీ సేవ

రుద్రారంలో రాములోరి పల్లకీ సేవ నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవాబ్‌పేట, జనవరి 13 : మండలంలోని రుద్రారంలో శనివారం శ్రీరాములోరి పల్లకీ సేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో దివ్యమైన రామమందిరం ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా రుద్రారం గ్రామానికి చెందిన హిందూ బంధువులు, నాయకులు గ్రామంలో రాములోరి విగ్రహంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, యాదయ్యగౌడ్, రాజశేఖర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత భాషపై పట్టు సాధించాలి

సంస్కృతంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ర్యాలీ

జడ్చర్లటౌన్, జనవరి 13 : విద్యార్థులు అన్ని సబ్జెక్టులతోపాటు సంస్కృత భాషపై పట్టు సాధించాలని వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు జగపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మారుతినగర్‌కాలనీ మాధవి భవనంలో సంస్కృత భారతి శాఖ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు సంస్కృత సంభాషణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని భాషలకు మాతృభాషా సంస్కృతమేనని చెప్పారు. సంస్కృతం కేవలం భాష మాత్రమేకాదని వైజ్ఞానిక భాషా అని, సంస్కృతం మానవీయ విలువలను పెంపొందిస్తుందని చెప్పారు. విద్యార్థులందరూ సంస్కృతాన్ని నేర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల శోభాయాత్ర నిర్వహించి సంస్కృతం నేర్చుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్కృత భారతి విభాగ్ ప్రముఖ్ వెంకట్‌రెడ్డి, శిక్షకురాలు భాగ్యశ్రీ, రాధాకృష్ణ, లావణ్య, చిరంజీవులు, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజుకు ఇవ్వబడును
★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: 9182290131
NT-MBNR

PLOT FOR SALE
★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥ 9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటలికి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మనెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794



నారాయణపేట : అక్షింతలు పంపిణీ చేస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

నర్వ మండలం పెద్దకడ్మూర్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

చిన్నగోపులాపూర్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

హన్వాడ/కృష్ణ, జనవరి 13 : అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠలో భాగంగా మండలంలోని ఊరూరా అక్షింతల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. హన్వాడలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరాముల వారి అక్షింతలతో హనుమాన్ ఆలయం నుంచి భువనేశ్వరి ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు. ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీన కుటుంబ సభ్యులంతా వాటిని తలపై వేసుకోవాలని, ఆ తర్వాత ఇంటి ముందు దీపాలు వెలిగించి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయాలన్నారు. అలాగే కృష్ణ మండలంలోని గుడెబల్లూర్‌లో శ్రీరామ భక్తులు స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో అయోధ్య రాముడి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటయ్య, దేవాలయం కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నర్వ మండలంలో..

నర్వ జనవరి 13: మండలంలోని లంకాల, పెద్దకడ్మూర్‌లో శనివారం ఆయా గ్రామాల ఆలయ కమిటీల సభ్యులు, గ్రామ పెద్దలు, భజన మండలి సభ్యులు, యువకుల ఆధ్వర్యంలో రాములవారి అక్షింతలు, కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జనవరి 13: మండలంలోని కొల్లూరులో హనుమాన్ ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజల అనంతరం భక్తులు గడపగడపకూ వితరణ చేశారు. ఈసందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ టౌన్, జనవరి 13: రాముల వారి అక్షింతలను శనివారం మక్తల్ మండలంలోని సంగంబండ, గుడిగండ్ల, సామాన్‌పల్లి, చిన్నగోపులాపూర్, మక్తల్ మున్సిపాలిటీలో ఇంటింటికీ రామభక్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారాయణపేటలో..

నారాయణపేట, జనవరి 13: పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు, భక్తులు, యువకులు, మహిళలు ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంతకుముందు ఆలయాల్లో పూజలు చేశారు. సీతారాములు, శివకుమార్, మురళిభట్టడ్, ఎల్లప్ప, ప్రభాకర్, శ్రీనివాస్, వెంకోబా, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావునామాజీ, రతంగపాండురెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో అయోధ్య అక్షింతల ఊరేగింపు భక్తులు

రాజాపూర్‌లో..

రాజాపూర్, జనవరి 13 : మండల కేంద్రంతోపాటు మండలంలోని రంగారెడ్డిగూడలో గ్రామ భజన మండలి భక్తులు శనివారం లక్ష్మీనారాయణ స్వామి అలయంలో అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి భక్తులు గ్రామంలో తిరిగి శ్రీరామ పట్టాభిషేకం ఫొటో, అయోధ్య అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, శివప్రసాద్, అచ్చయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

జాజాపూర్‌లో..

నారాయణపేటరూరల్, జనవరి 13 : పేట మండలంలోని జాజాపూర్‌లో శనివారం అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ కరపత్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు. ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ కార్యకర్తలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, జనవరి 13 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీరాముడి అంక్షింతలు, అయోధ్య రామమందిర ఆహ్వాన కరపత్రాన్ని భక్తులు ఇంటింటికీ వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణపేటరూరల్ : జాజాపూర్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

విజేతలకు ట్రోఫీ అందజేసిన ఎమ్మెల్యే

విజేత జట్టుతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 13 : జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పిల్లలమర్రి సమీపంలోని ఎండీసీఏ మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. టోర్నీలో 8జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో ఎన్ఎస్‌యూఐ, హన్వాడ జట్లు తలపడ్డాయి. ఎన్ఎస్‌యూఐ జట్టు 48 పరుగుల తేడాతో గెలుపొందింది. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి విజేత జట్టుకు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వినోద్‌కుమార్, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్‌అలీ, ముకుందం, ఆవేజ్, ఫహీం, ఫయాజ్, రాములుయాదవ్ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా వాలీబాల్ టోర్నీలో బంగారు పతకం

- ప్రతిభ చాటిన మక్తల్‌కి చెందిన అనన్య

బంగారు పతకం సాధించిన అనన్య

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 13 : ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ కిట్(కేఐఐటీ) యూనివర్సిటీలో ఈనెల 9 నుంచి 13వరకు నిర్వహించిన ఆల్ ఇండియా ఉమెన్స్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నీలో నారాయణపేట జిల్లా మక్తల్‌కు చెందిన అనన్య బంగారు పతకం సాధించారు. కేరళ రాష్ట్రంలోని ఎంజీ యూనివర్సిటీలో బీకామ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. 2018, 2019, 2020, 2022లో జరిగిన జాతీయస్థాయి టోర్నీల్లోనూ సత్తా చాటారు. ఆల్ ఇండియా యూనివర్సిటీలో పథకం సాధించడం పట్ల జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాంతికుమార్, మహ్మద్ హనీఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నవీరయ్య, కోచ్ పర్వేజ్ అభినందించారు.

యువత క్రీడల్లో రాణించాలి

బాలానగర్ : క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ శంకర్

బాలానగర్, జనవరి 13 : జాతీయ క్రీడల్లో గ్రామీణ యువత రాణించాలని సర్పంచ్ మెడికల్ శంకర్ అన్నారు. మండలంలోని పెద్దాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శేరిగూడలో ప్రిమియల్ లీగ్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువకులు క్రీడల వైపు దృష్టి సారించి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో సమివుల్లా, వేణు, లింగం, రఫీ పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

జడ్చర్లటౌన్, జనవరి 13 : సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌కాలనీలో సంస్కారభారతి ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యానగర్‌కాలనీకి చెందిన యువతులు, మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులను వేశారు. పోటీల్లో గెలుపొందినవారికి ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంస్కారభారతి సభ్యు డు రాధాకృష్ణ, విష్ణు, కాలనీవాసులు ఉన్నారు.

తిప్రాస్‌పల్లిలో..

ఊట్కూర్, జనవరి 13 : సంక్రాంతి సందర్భంగా తిప్రాస్‌పల్లిలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్‌రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బస్వరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

కరెంట్ తీగలు పట్టుకొని వ్యక్తి ఆత్మహత్య

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 13: జిల్లా కేంద్రంలో ఓ వ్యక్తి కరెంట్ తీగలు పట్టుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. ఈ ఘటన శనివారం సాయంత్రం వెలుగులోకి వచ్చిందని రూరల్ పోలీస్‌స్టేషన్ రెండో ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆయన కథనం మేరకు నవాబ్‌పేట మండలానికి చెందిన వద్దిగారి లక్ష్మమ్మ భర్త యాదయ్య 14 ఏండ్ల క్రితం మృతిచెందాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమెకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అడివిదేవరపల్లికి చెందిన వెంపటి ప్రవీణ్(35)తో పరిచయం ఏర్పడింది. పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. ఏనుగొండ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ప్రవీణ్ తాగుడుకు బానిసై రోజూ తాగడానికి డబ్బుల కోసం లక్ష్మమ్మను ఇబ్బంది పెట్టేవాడు. ఈ క్రమంలోనే డబ్బులు ఇవ్వకుండా శనివారం లక్ష్మమ్మ బయటికి వెళ్లింది. మధ్యాహ్నం సమయంలో తన కూతురు బట్టలు తీయడానికి ఇంటిపైకి వెళ్లడంతో అక్కడ ప్రవీణ్ చనిపోయి ఉండడం చూసి, తల్లికి తెలిపింది. విషయం తెలియడంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తనతో గొడవపడి క్షణికావేశంలో ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నారని లక్ష్మమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

పండుగకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

బాలానగర్, జనవరి 13 : సంక్రాంతి పండుగకు ఊరెళ్లేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై శ్రీనివాసులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సెలవుల్లో అందరూ సుదూర ప్రాంతాలకు వెళ్లే నేపథ్యంలో దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు తాము కూడా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటుమన్నామని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. కాలనీల్లో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

స్నేహభావం పెరుగుతుంది

క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న సర్పంచ్ గోపాల్‌గౌడ్

నవాబ్‌పేట, జనవరి 13 : క్రీడలతో క్రీడాకారుల్లో స్నేహభావం, మానసిక ఉల్లాసం పెరుగుతాయని నవాబ్‌పేట సర్పంచ్ గోపాల్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రఘుకుమార్, శ్రీను, చంద్రశేఖర్, ప్రకాశ్, అర్షద్, నర్సింహులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పంపుసెట్ చోరీ

జడ్చర్లటౌన్, జనవరి 13 : మున్సిపాలిటీలోని గౌరిశంకర్‌కాలనీలో ఓ ఇంటి ఎదుట నిలిపిన ట్రాక్టర్ నుంచి పంపుసెట్ చోరీకి గురైంది. మండలంలోని ఈర్లపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం పంచాయతీ ట్రాక్టర్ ఆయిల్‌సర్వీసింగ్ చేసేందుకు జడ్చర్ల మెకానిక్ షెడ్‌కు తీసుకొచ్చాడు. ఆ తర్వాత రాత్రికావడంతో స్థానిక గౌరిశంకర్‌కాలనీలోని తన ఇంటి ముందు ట్రాక్టర్‌ను నిలిపాడు. శనివారం ఉదయం నిద్రలేచి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ ఇంజిన్ నుంచి పంపుసెట్‌ను ఎత్తుకెళ్లారు. దీని విలువ రూ.20వేలు ఉంటుందని సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంపై జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో సర్పంచ్ ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

ఊట్కూర్, జనవరి 13 : లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఊట్కూర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, సర్పంచ్ లయన్ సూర్యప్రకాశ్ రెడ్డి, సభ్యులు వసంత్, భరత్, జయప్రకాశ్ ,రమేశ్‌బాబు,రణవీర్, అనిల్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

మూసాపేట : బహుమతులు అందజేస్తున్న భాస్కర్‌గౌడ్, శ్రీహరిగౌడ్

మూసాపేట, జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూసాపేట రైతువేదికలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువతులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. మొదటి బహుమతి జలుగరి జ్యోతి, రెండో బహుమతి తోటపల్లి భవాని, మూడో బహుమతి తిరుపతమ్మ గెలుపొందారు. వారికి మూసాపేటలోని ఎరువుల దుకాణం యజమాని శ్రీహరిగౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్‌చందర్‌గౌడ్, ఉపసర్పంచ్ తాజోద్దీన్, నారాయణ, శెట్టి శ్రవణ్‌కుమార్, కృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : హంసవాహిని పాఠశాలలో ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని హంసవాహిని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేశ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 13 : విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని పీయూ బీఈడీ ప్రిన్సిపాల్ మహ్మద్‌బషీర్ అన్నారు. హుదా హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని న్యూవిజన్ ఫంక్షన్ హాల్‌లో స్పోర్ట్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. డాక్టర్ బషీర్‌అహ్మద్, ముఫ్తి ముతిఉర్ రహమాన్ ముఖ్యఅతిథులుగా హాజరై ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్, నెట్‌బాల్, త్రోబాల్‌కు సంబంధించి ప్రాజెక్టులు తయారు చేశారు. స్టేడియం నిర్మాణలతోపాటు, క్రీడాకారులు, లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి, ఒక్కో క్రీడాంశం గురించి వివరించారు. ప్రిన్సిపాల్ మహ్మద్ అఖిల్ మాట్లాడుతూ ప్రతి క్రీడా అంశంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, యాసర్, వాసిఫ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనలను పరిశీలిస్తున్న అతిథులు